ఘనంగా తిరుమలేశుడి జాతర


నందిపాడులో కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

మరికల్: మండలంలోని పల్లెగడ్డ శివారులోని బండకొండ గుట్టకు వెలసిన తిరుమలేశుడి జాతర బుధవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామం నుంచి జల్దిబిందెను ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామికి అభిషేకం చేశారు. భక్తులు దాసాంగాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర కల్యాణం..

మద్దూరు: నందిపాడ్ శివారులోని స్వయంభూ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త నారాయణస్వామి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ వేడుక ఘనంగా నిర్వహించారు. యాగశాలలో మండపారాధాన, నవగ్రహపూజా, సుదర్శన, దుర్గ హోమాలను నిర్వహించారు. కల్యాణ వేడుకలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మాణిక్యరావ్, చంద్రశేఖర్, వెంకటయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా పడిపూజ..

దామరగిద్ద: మండల కేంద్రంలోని భవానీ ఆలయ ఆవరణలో గురుస్వాముల సమక్షంలో మహాపడిపూజ వైభవంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి భవాని ఆలయం వరకు కలశ, నంది ఊరేగింపు, శోభాయాత్ర నిర్వహించారు. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గురుస్వాములు శంభులింగం, మహేందర్ శ్రీనివాస్ షెట్టి మహేందర్ పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో వడ్డే అంజి, తర్ల వెంకటేష్, రమేష్, మొగులప్ప నర్సింహ, వెంకటప్ప, డీకే కిరణ్, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ రథోత్సవం..

కృష్ణా: మండల పరిధిలోని కున్సి గ్రామంలో భనాద ఎల్లమ్మ రథోత్సవం కనులపండువగా సాగింది. ప్రతి ఏడాది పౌర్ణమి రోజున రథోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

హిందూవాహిని ఆధ్వర్యంలో పూజలు

ధన్వాడ: మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ పాఠశాల సమీపంలోని పురాతన శివాంజనేయ దేవాలయ పరిసర ప్రాంతాలను హిందూవాహిని ఆధ్వర్యంలో యువకులు శుభ్రం చేశారు. మాఘపూర్ణిమ సందర్భంగా పూజలు నిర్వహించిన్నట్లు జిల్లా సంయోజన్ సుదర్శన్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, కార్తీక్, భరత్, శివకుమార్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.


దామరగిద్దలో శోభాయాత్రలో శివస్వాములు


పల్లెగడ్డలో జల్దిబిందెలతో భక్తులు

సకాలంలో వైద్య సేవలందించాలి


ఎన్‌సీడీ క్లినిక్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఎన్‌సీడీ క్లినిక్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోగులకు సకాలంలో సేవలు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. 30 ఏళ్ల పైబడినవారు తప్పకుండ బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్, వైద్యులు మల్లికార్జున్, జయచంద్రమోహన్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి


ధన్వాడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

ధన్వాడ: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ధన్వాడ కాంప్లెక్స్ పరిధిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఐఎఫ్‌ఎల్‌బీలపై ఇస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సూచనలు ఇచ్చారు. ఇంటర్‌యాక్టివ్ ఫాట్ ప్యానెల్ బోర్డులను ఉపాయోగించి విద్యార్థులకు పాఠాలు బోధించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ : ఉపాధ్యాయులు అర్థవంతంగా పాఠాలు బోధించాలని మక్తల్ ఎంఈఓ అనిల్‌గౌడ్ అన్నారు. బుధవారం మండంల కేంద్రంలోని మక్తల్, మాగనూర్, కృష్ణ మండాలలకు చెందిన 25 మంది ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవశాస్త్ర విధానాలతో మెళకువలతో బోధించాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో బాపురెడ్డి, సీఆర్పీ కృష్ణ, జైలు, శ్రీనివాస్‌రావు, రమేష్, హైమావతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి


డీఐఈఓకు వినతిపత్రం అందజేస్తున్న అధ్యాపకులు

నారాయణపేట ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన విధుల్లో కొత్తగా రెగ్యులరైజ్ వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డీఐఈఓ కార్యాలయంలో రెగ్యులర్ లెక్చరర్లు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని డీఐఈఓ కార్యాలయంలో బుధవారం డీఐఈఓ సుదర్శన్ రావ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ జిల్లా గెజిటెడ్ లెర్చరర్ల జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు మాట్లాడుతూ...మార్చిలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన డ్యూటీలు, డీఓలు, స్క్వాడ్, సిట్టింగ్, ఫ్లెయింగ్ స్క్వాడ్, కస్టోడియన్ మొదలైనా వాటిలో మొదటి ప్రాధాన్యత కొత్తగా రెగ్యులరైజ్ అయినా వారికి ఇవ్వాలని కోరారు. డీఐఈఓ సుదర్శన్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

అమరచింత: సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలను నియంత్రించే అవకాశం ఉందని ఎస్‌ఐ సురేష్ తెలిపారు. సీసీ కెమెరాల అవశ్యకతపై మండలంలోని నందిమళ్ల గ్రామంలో బుధవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తున్నామన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే ప్రజలు స్వచ్ఛందంగా డబ్బులు పోగు చేసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నందిమళ్ల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఇంటింటికీ వెళ్లి తమకు తోచిన విధంగా విరాళాల రూపంలో నగదు సేకరిస్తామని గ్రామస్తులు ఎస్‌ఐకి తెలిపారు. అదేవిధంగా ఆలయంతో పాటు ప్రార్థన మందిరాలకు సెంట్రల్‌లాకింగ్ సిస్టమ్ గల యూనివర్సల్ తాళాలు అమర్చాలని ఎస్‌ఐ సూచించారు.

నిందితుడికి ఉరిశిక్ష వేయాలి

మక్తల్: మహారాష్ట్ర సాంగ్లీ జిల్లాలో చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష వేయాలని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మైనార్టీ యువకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చిన్నారిని హత్య చేసిన నిందితుడు పాండురంగ సోమన్న అనే నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. దేశంలో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుట్బో, అఫ్రోజ్, జంషీర్ ఆలీ, మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, అజయ్, మైనార్టీ నాయకులు ఆసిఫ్, అనాజ్, మతిన్, ఆక్రస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నర్సరీల్లో గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలి



ఊట్కూరు: నర్సరీల్లో వేసవిలో ఎండతాకిడి అనుకూలంగా గ్రీన్ నెట్‌లు ఏర్పాటు చేయాలని ఏపీఓ సత్యప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని ముగ్దుంపూర్, బిజ్వార్ గ్రామాల్లో నర్సరీలు పరిశీలించారు. క్రమం తప్పకుండా బ్యాగుల్లో నీటి సరఫరా చేయాలన్నారు. రైతులకు అవసరమైన కందకాలు తవ్వడం, పశువులకు, గొర్రెలకు కొట్టాలు వేయడం వంటి పనులను ఉపాధిహామీ పథకంలో చేపడుతున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మైపాల్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల



మాగనూర్: ఈనెల 14న వీర జవాన్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో బజరంగదళ్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రేమికుల రోజు పాశ్చాత్య దేశాల విష సంస్కృతని యువత దానిని విడనాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలి



ధన్వాడ: మండలంలోని రామకిష్టాయిపల్లి గ్రామ శివారులో ఫారెస్ట్ ఆనుకొని ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కబ్జా చేస్తున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెట్లు తొలగించి సరిహద్దు రాళ్లను కూడా తొలగించి చదును చేసినట్లు తెలిపారు. అధికారులకు సమాచారం తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమి కబ్జా నుంచి కాపాడాలని పేర్కొన్నారు. కాకుండా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



కొత్తపల్లి: మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెన్నయ్యతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పార్థీవ గౌడ్, నీలారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

మక్తల్: మండలంలోని చిట్యాల గ్రామ శివారులో కోడి పందేల స్థావరంపై బుధవారం మక్తల్ పోలీసులు దాడి చేశారు. దాడిలో పలువురి అరెస్ట్ చేసి వారి వద్ద బైకు, నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

రంగరాజన్‌పై దాడి అమానుషం

ఆత్మకూర్/పెబ్బేరు: చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య అని, దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ధూప దీప అర్చక సంఘం, బ్రాహ్మణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూర్, పెబ్బేరు అర్చకులు రంగరాజన్‌ను కలిసి పరామర్శించారు. అర్చకులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంతాచార్యులు, ప్రధానకార్యదర్శి శ్రీధర్ జ్యోషి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రభాకర్‌రావు, వెంకటనర్సింహారావు, భీంసేన్‌జ్యోషి, గుండాచారి, రాఘవేంద్రరావు, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేయాలి



కృష్ణా: మండల పరిధిలోని కున్సీ గ్రామ సమీపంలోని జైన మందిరం వద్ద జాతీయ రహదారిపై నిత్యం ప్రమదాలు జరుగుతున్నాయని, తక్షణమే రోడ్డుకు మరమ్మతు చేయాలని పలువురు నాయకులు కోరారు. బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు నల్లె నర్సప్ప, మాజీ వైస్ ఎంపీపీ అంజనేయులు, బీఆర్‌ఎస్ మండల నాయకుడు మ్యాకలి సురేష్ రోడ్డును పరిశీలించి అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లారు. కొంత కాలంగా కల్వర్టు వద్ద రోడ్డు కృంగినటలు తెలిపారు. తక్షణమే మరమ్మతు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోండి



అమరచింత: పట్టణంలో దోమల బెడద పెరిగిందని, వాటి నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రవిబాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాస్‌లైన్ మండల కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున ఉన్న చెరువు పెద్ద కాల్వను మురుగుకాల్వగా మార్చడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు వార్డుల వారీగా ఫాగింగ్ చేపట్టకపోవడంతో ప్రజలు విష జ్వారాల బారిన పడుతున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలో చాలా మంది నిరుపేదలకు నేటికీ గ్యాస్ సబ్సిడీ పడట్లేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పట్టణంలో దోమల నివారణ కోసం ఫాగింగ్‌తో పాటు మురుగుకాల్వల శుభ్రత కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సామేలు, కురుమన్న, భక్తి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిశీలించిన ఎంపీడీఓ



మద్దూరు: మండలంలోని దమ్‌గాన్‌పూర్‌లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్‌ను బుధవారం ఎంపీడీఓ నర్సింహారెడ్డి పరిశీలించారు. విద్యుత్ సరఫరా, మరుగుదొడ్డు తదితర వసతుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని వంట ఏజెన్సీ మహిళలకు సూచించారు. బియ్యం సరఫరాలో లోపాలుంటే మా దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాడే యూనియన్


మరికల్‌లో వేడుకలు జరుపుకొంటున్న నాయకులు


జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న సర్కిల్ సెక్రటరీ మొగులప్ప

నారాయణపేట: రాష్ట్రంలో కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 అని సర్కిల్ సెక్రటరీ మొగులప్ప అన్నారు. 1104 యూనియన్ ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట 1104 కార్మికుల సంఘ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రశ్నించే గొంతుక ఉన్నప్పుడు కార్మికుల సమస్యలు తీరుతాయన్నారు. విధి నిర్వహణలో కార్మికులు ఎదుర్కొనే సమస్యలు అధికారులు దృష్టి సారించనప్పుడు కార్మికుడికి వెన్నుదన్నుగా యూనియన్ నిలిచిందన్నారు. కార్యక్రమంలో 1104 యూనియన్ సర్కిల్ ప్రెసిడెంట్ గోవింద్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు, వైస్ ప్రెసిడెంట్ నజీర్, జంగిటి మల్లేష్, ఫోర్‌మెన్ మల్లికార్జున్, కోశాధికారి బండి ఆనంద్, సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జె. వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఈఈయూ 75 వసంతాల వేడుకలు..

మరికల్: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ 75 వసంతాలు పూర్తి చేసుకోవడంతో బుధవారం మరికల్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద యూనియన్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీఈఈయూ సంఘం డివిజన్ అడిషనల్ సెక్రెటరి మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో 1104 యూనియన్ జెండా ఆవిష్కరించారు. 75 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో భాగస్వామం కావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, భాస్కర్, బుచ్చన్న, రాములు, నరేష్, గౌస్, సురేష్, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి



జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న రామకృష్ణ


ధన్వాడలో మాట్లాడుతున్న మహేష్

ధన్వాడ: కాంగ్రెస్‌ప్రభుత్వం విద్యాశాఖను బలహీనం చేసేందుకు చూస్తుందని పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి మహేష్ అన్నారు. బుధవారం మండలం కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలన్నారు. పెండింగ్‌లో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. దాదాపు రూ.7500 కోట్లకుపైగా స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నాయకులు కురుమూర్తి, పరశురాం, నరేష్, తిరుమలేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట ఎడ్యుకేషన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన ఇప్పటికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దారుణమని పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు రామకృష్ణ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థతో దోబూచులాడుతుందన్నారు. పెండిగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని పటిష్టం చేసి విద్యాశాఖ మంత్రిని వెంబడే నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్, జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షుడు గౌస్, సహాయ కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ అన్నారు. టీయూసీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంపై విద్యపట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమలలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సంధ్య, సాగర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న వలంటీర్లు

నారాయణపేట ఎడ్యుకేషన్: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ డిపార్ట్‌మెంట్ వలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి వాడకం వలన కలిగే నష్టాలు, తీవ్ర పరిణామాల గురించి వివరించారు. డ్రగ్స్, మద్యం, ధూమాపానం లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి


కాట్రేవ్‌పల్లిలో భూములు పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మక్తల్: పేట– కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి బలవంతపు భూసేకరణను ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌రామరెడ్డి అన్నారు. మక్తల్ మండలం కాట్రేవ్‌పల్లి, ఊట్కూర్ మండలం బాపూర్, తిప్రాస్‌పల్లి, దామరగిద్ద మండలం బాపన్‌పల్లి తండాల్లో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సర్వే అధికారులను తీసుకొచ్చి రైతుల పొలాల్లో జెండాలు పాతి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బుధవారం కాట్రేవ్‌పల్లిలో సీపీఎం బృందం పర్యటించినట్లు తెలిపారు. చట్టాలను గౌరవించి అమలు చేయాల్సిన అధికారులే గృహ నిర్బంధంలో ఉంచి భౌతిక దాడులకు పాల్పడిన ఘటనలు సీపీఎం దృష్టికి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందురాజ్, రాజు, వెంకటేస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీటీగా మారేదెన్నడో?


అమరచింత నుంచి మూలమళ్లకు వెళ్లే మట్టి రహదారి

అమరచింత: పట్టణంలోని భగత్‌సింగ్ విగ్రహం నుంచి మూలమళ్ల గ్రామం వరకు ఉన్న కచ్చ రహదారిని బీటీగా మార్చాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం దక్కడం లేదని స్థానికులు వాపోతున్నారు. సుమారు ఐదున్నర కిలోమీటర్ల మట్టి రహదారికి బీటీ కోసం ప్రభుత్వం పలు దఫాలుగా నిధులు మంజూరు చేయడం, పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిధులు సరిపోవని వెనక్కి వెళ్లడంతో పనులు మరుగునపడ్డాయి. ఇరు గ్రామాల ప్రజలతో పాటు రైతులకు ఉపయోగపడే రహదారి కావడంతో వేగంగా పనులు చేపట్టాలని రైతులు సంబంధిత అధికారులు, ఎమ్మెల్యేకు వేడుకుంటున్నారు. అమరచింత ఎత్తిపోథల పథకం ఆయకట్టు అధిక భాగం ఇరు గ్రామాల మధ్య ఉండటంతో ఎత్తిపోథల సంఘం డైరెక్టర్లు, రైతులు రహదారిని సీసీగా మార్చమంటూ పీజేపీ అధికారులకు గతంతో విన్నవించారు. రైతుల విన్నపానికి స్పందించిన ఇరిగేషన్ శాఖ అధికారులు రహదారి పరిశీలించి పరిస్థితులను అంచనా వేశారు. వీటి కోసం సీసీ రహదారి నిర్మించాలని నిధులు మంజూరు చేశారు. కానీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నేటికీ పనులు మొదలుపెట్టలేదని రైతులు మండిపడుతున్నారు.